RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | గురువారం | 18.07.2024

సంపుటి 327 | సంచిక 1 | పేజీలు : 03 | వెల : రూ.5

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు

## సర్కారు గుడ్ న్యూస్



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు తెలంగాణ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్కు రూ.2 లక్షలు, సహాయకులకు రూ. లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించింది. రహమత్ నగర్లో జరిగిన అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమంలో ఈ మేరకు మంత్రి సీతక్క ప్రకటన చేశారు. రెండు మూడు రోజుల్లో జీవో ఇస్తామని సీతక్క స్పష్టం చేశారు. అంగన్వాడి సిబ్బందికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని వెల్లడించారు.

వివరాలు2లో...



## భారీగా పెరిగిన బంగారం ధరలు

గ్రాముల బంగారం ధర రూ.75 వేలు

కిలో వెండి ధర రూ.1,00,500

## జంపు జిలానీల స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం




వివరాలు2లో...

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో

# చిన్నారి మృతి

- వీధి కుక్కల దాడిలో మరో చిన్నారి మృతి
- ఎన్ని సార్లు ఫిర్యాదులు ఇచ్చిన అధికారులు
- పట్టించుకోరని స్థానికుల ఆగ్రహం
- బాలుని మృతిపై సీఎం రేవంత్ రెడ్డి విచారం



## ఇలాటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలకు ఆదేశం

**ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభం శుభం తెలియని చిన్నారి మృతి చెందాడు. నోటి మాట కాదుకదా, సరిగ్గా అరవలేని బాలుని రోదన, కుక్కల అరుపుల నడుమ ఎవ్వరి కంట పడలేదు. బాలుని మెదడు బయట పడేంతలా వీధి కుక్కలు చిన్నారిని ఈడ్చుకెళ్లి మరి దాడి చేసి చంపాయి. నగరంలో జరిగిన ఈ సంఘటనతో రాష్ట్రం మొత్తం ఉలిక్కిపడేలా చేసింది.**

**మేడ్చల్ జిల్లా జవహర్ నగర్లో మంగళవారం రాత్రి దారుణం చోటు చేసుకుంది. వీధి కుక్కల దాడిలో ఏడాదిన్నర బాలుడు మరణించాడు.**

**మేడ్చల్ - ప్రభాత సూర్యుడు**

ఇంటి బయట ఆడుకుంటున్న బాలుడిపై కుక్కలు ఎగబడి కొంతదూరం ఈడ్చుకెళ్లి మరీ దాడి చేశాయి. ఈ ఘటనలో మెదడులో కొంత భాగం కూడా బయటపడింది. దీంతో తీవ్రగాయాలైన బాలుడు మృతి చెందాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... సిద్దిపేట జిల్లా మిరిదొడ్డి గ్రామానికి చెందిన భరత్, లక్ష్మీ దంపతులకు విహాన్ అనే ఏడాదిన్నర కుమారుడు ఉన్నారు. పని కోసం, బతుకుదామని నెల కిందట హైదరాబాద్ కు వచ్చారు. జవహర్ నగర్ లోని ఆదర్శ్ నగర్లో నివాసం ఉంటున్న లక్ష్మీ సోదరుడి ఇంట్లోనే ఉంటున్నారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో విహాన్ ఇంటి ఎదుట ఆడుకుంటున్నాడు. అప్పుడే గుంపులుగా వచ్చిన వీధికుక్కలు ఒక్కసారిగా విహాన్ పై దాడి చేశాయి. కుక్కల దాడిలో విహాన్ మరణించడం స్థానికంగా కలకలం సృష్టించింది. జవహర్ నగర్ వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని.. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు సమస్యను పట్టించుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**వీధి కుక్కల దాడిలో బాలుడి మృతి పట్ల సీఎం విచారం**

హైదరాబాద్ లోని జవహర్ నగర్ లో వీధి కుక్కలు దాడి చేసి రెండేళ్ల బాలుడిని చంపేసిన ఘటనపై



## ఈ నెల 22 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

అమరావతి - ప్రభాత సూర్యుడు :ఏపీ అసెంబ్లీ సమావేశాలు జులై 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఈ సమావేశాల్లో ఓటు ఆన్ అకౌంట్ పెట్టాలా ? లేకుంటే ఆర్డినెన్స్ పెట్టాలా.. అనే అంశంపై ఈ భేటీలో కీలక చర్చ జరిగింది. మూడు రోజుల పాటు ఈ అంసెబ్లీ సమావేశాలు జరగనున్నాయి గవర్నర్ ప్రసంగంతో ఈ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇక శ్వేత పత్రాల ప్రస్తావనను సైతం అసెంబ్లీలో తీసుకురావాలని కేబినెట్లో చర్చ జరిగింది. మరోవైపు ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు సైతం తీసుకున్నారు.



## నిండుకుండలా ఆల్మట్టి డ్యాం

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

కృష్ణా నదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తివేశారు. దీంతో దిగువన ఉన్న నారాయణ పూర్ జలాశయంలోకి వరద చేరుకుంటోంది. నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశైలం డ్యామ్కు నీటిని వదలనున్నారు. మరోవైపు తుంగభద్రలో వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది.



నేడు తెరుచుకోనున్న

## పూరీ జగన్నాధుని రహస్య గది

**భువనేశ్వర్ - ప్రభాత సూర్యుడు**

ఒడిశాలోని పూరీ జగన్నాధుని శ్రీ క్షేత్రరత్న భాండాగారం రహస్య గది తలుపు లు గురువారం తెరుచుకోనున్నాయి. ఇందుకు గురువారం ఉదయం 9.51 నుంచి 12.15 గంటల వరకు శుభముహూర్తంగా నిర్ణయించారు. దీంతో దేశమంతా ఇప్పుడు ఆసక్తికరంగా చూస్తోంది. శ్రీక్షేత్ర కార్యాలయంలో మంగళవారం భాండాగారం అధ్యయన సంఘం అధ్యక్షుడు జస్టిస్ బిశ్వనాథ్ రథ్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఈమేరకు నిర్ణయించారు. సమావేశం అనంతరం జస్టిస్ రథ్, ఆలయ పాలనాధికారి అరవింద పాఢ విలేకరులతో మాట్లాడుతూ 'ఈ నెల 14న భాండాగారంలోని తొలి రెండు గదుల్లో ఉన్న పురుషోత్తముని సంపద బయటకు తీసి తాత్కాలిక స్ట్రాంగ్రూంకు తరలించమన్నారు. ఇదంతా వీడియోగ్రఫీ చేయించాం. ఈనెల 18న రహస్య గదిని తెరిచి, అందులోని సంపదను మరో తాత్కాలిక స్ట్రాంగ్రూంలో భద్రపరుస్తాం. అనంతరం ఈ భాండాగారాన్ని పురావస్తు శాఖకు మరమ్మతుల నిమిత్తం అప్పగిస్తామన్నారు. పనులు పూర్తయ్యాక సంప దనంతా మళ్లీ రహస్య గదికి తెచ్చి, ఆభరణాల లెక్కింపు చేపడతామ'ని వెల్లడిరచా రు.రహస్య గది తెరుస్తున్న కారణంగా శ్రీక్షేత్రంలోకి గురువారం ఉదయం నుంచి భక్తుల ప్రవేశాన్ని నిలిపి వేసినట్లు ఆలయ పాలక మండలి ప్రకటించింది..

## జంపు జిలానీల స్థానాల్లో
# ఉప ఎన్నికలు ఖాయం

**- మాజీ మంత్రి హరీష్ రావు**



**సంగారెడ్డి ప్రభాత సూర్యుడు**
పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సుప్రీం కోర్టును త్వరలో ఆశ్రయించి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై డిస్ క్వాలిఫై ఆర్డర్ తీసుకు వచ్చి ఉప ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుని సత్తా చాటుతామన్నారు. ఇన్నాళ్లూ అభివృద్ధి కోసం పనిచేసి వాస్తవానికి కార్యకర్తలను పట్టించుకోలేదని ఇక నుంచి ఆ పొరపాటు జరగదని హరీష్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని ఆర్ సి పురంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనపుడు కూడా పిడికెడు మందితో ఉద్యమించామని, గతంలో తెలంగాణ రాకుండా టీఆర్ఎస్ ను కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను తమవైపు లాక్కొందన్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పార్టీ ఏం అన్యాయం చేసిందని, పార్టీ అధికారంలో లేనపుడు కష్టాలు వస్తాయి. తట్టుకోలేక పారిపోవటం బావ్యం కాదని అన్నారు. పటాన్ చెరు కు నిధుల వరద పారించాం,ఏం తక్కువ చేశామన్నారు. గూడెం పోయినా కార్యకర్తలు గుండె ధైర్యం మాత్రం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ మూడుసార్లు అవకాశం ఇచ్చి గూడెం మహిపాల్ రెడ్డి ని గెలిపించినప్పటికీ పార్టీ మారడానికి ఎలా మనసువచ్చిందన్నారు. నియోజకవర్గం లో మళ్లీ గులాబి జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీ మారితే రాళ్లతో కొట్టండి అన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ మారాడు. ఆయనను ఏం చేయాలో ప్రజలే చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జీవోలు ఒకరకంగా ఉన్నాయి, చేసేది మరోలా ఉందన్నారు. రేవంత్ రెడ్డి మాటలు చెబుతూ.. రైతులకు కోతలు విదిస్తున్నారని ఎద్దేవా చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం లో కార్యకర్తలు ధైర్యాన్ని కోల్పోవద్దు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే ను, కార్పోరేటర్లను, స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరినీ గెలుపించుకునే బాధ్యత నాదని హామీనిచ్చారు. ఇప్పటి వరకు ప్రజా సంక్షేమం చూశాం, రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ఆరు గ్యారంటీలు పెట్టిన కాంగ్రెస్ ఏ గ్యారంటీని సరిగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక బస్సు తప్ప అంతా తుస్సేనన్నారు. కాంగ్రెస్ పాలన అంతా అస్తవ్యస్తంగా ఉందని, మరో ఆరునెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు తిప్పికొట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రతిపక్షంగా ప్రజల తరపున పోరాటం చేస్తామని, పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. పార్టీ మారిన ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేస్తామన్నారు. మళ్లీ ఉప ఎన్నికలు తధ్యమని, వారం, పదిరోజులలో విస్తృత స్థాయిలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## ప్రాజెక్టుల నిర్మాణాల నిర్మాణాలకు
# రూట్ మ్యాప్

- డిసెంబర్ 2025 నాటికి పాలమూరులో ప్రాజెక్టుల పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలుకు నిరంతర ప్రక్రియ
- ఆగస్టు 15 న రాజీవ్ గాంధీ కెనాల్ (సీతారామ ప్రాజెక్ట్) ప్రారంభం
- రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లై శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**
రాష్ట్రంలోనీ ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటి పారుదల శాఖా రూట్ మ్యాప్ రూపొందించుకుందని రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్ నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడిరచారు. పాలమూరు రంగారెడ్డి తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్ ల పురోగతి తో పాటు నిర్మించాల్సిన ప్రాజెక్టుల పై బుధవారం రోజున జలసౌద లో నీటిపారుదల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జ,అదనపు కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు అదిత్యా దాస్,ఇ యన్ సి అనిల్ కుమార్ సంబంధిత అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు `రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్,ఆర్ బి ఎల్ ఐ యస్,జే. ఎన్.ఎల్.ఐ .యస్, డిరడి ఎల్ ఐ యస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి ,నెట్టెంపాడు, భీమా,కల్వకుర్తి ఎల్ ఐ సి లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్,పాలెం వాగు,మత్తడి వాగు,యస్.ఆర్ యస్.పి ఫెస్2,చనాకా కోరాట,లోయర్ పెన్ గంగా, దేవాదుల ,మోదీ కుంటవాగు,యస్.వై.పి ??,జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై సమగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు.వీటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట,శ్రీపాద ఎల్లంపల్లి,జే సి ఆర్ డి ఎల్ యస్ తదితరాలు పూర్తి చేసేందుకు 8,000 కోట్ల పై చిలుకు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు.అయితే అదే సమయంలో 2025 డి సెంబర్ మాసాంతానికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో 11 వేల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖాకు పంపాలని నిర్ణయించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో 28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డీయే 18,000 కోట్లు అని మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు.ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి,ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు. ఏ కేటగిరీలో 240.66 కోట్లతో 47,882 ఏకరాల ఆయకట్టు ను సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు 7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుకరానున్నట్లు ఆయన చెప్పారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టు ను ఈ నేల చివరి నాటికి,ఖమ్మం జిల్లాలో రాజీవ్ కెనాల్ (సీతారాం ప్రాజెక్ట్ ) ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## మత్తు మందు పై ఉక్కుపాదం



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** రాష్ట్రంలో శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని డీజీపీ జితేందర్ ఆదేశించారు. సీఎం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముందు డీజీపీ తన కార్యాలయంలో ఎస్పీలు, కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై మాట్లాడారు. 'ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులన్నీ తప్పనిసరిగా పరిష్కారమయ్యేలా చూడాలి. పోలీస్ స్టేషన్లకు వచ్చేవారితో మర్యాదపూర్వకంగా మసలుకోవాలి.. క్షేత్రస్థాయిలో పోలీసింగ్ను మెరుగుపరిచేందుకు ఎస్పీలు, కమిషనర్లతోపాటు ఇతర అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి. శాంతిభద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. రాష్ట్రంలో మత్తుమందుల ఊసే వినపడకూడదని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నారు. అందుకు అంతా కలిసికట్టుగా కృషిచేయాలి. పోలీస్ స్టేషన్ల వారీగా డ్రగ్స్ నివారణపై దృష్టి పెట్టాలి. ఎస్సీ `ఎస్టీలు, మహిళలకు సంబంధించిన కేసుల విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలి అని డీజీపీ ఆదేశించారు. సమావేశంలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, శిఖా గోయల్, అభిలాష బిస్త్, వి. వి. శ్రీనివాసరావు, విజయ్కుమార్, స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, అవినాష్ మొహంతి, సుధీర్బాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో
# చిన్నారి మృతి





**మొదటిపేజీ తరువాయి...**
ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పసి కందులు, చిన్నారులపై ప్రతి ఏటా వీధి కుక్కల దాడులకు వాతావరణ పరిస్థితులా, లేక సీజనల్ కారణాల అనే అంశంపై అధ్యయనానికి పశు వైద్యులు, బ్లూ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని చెప్పారు. వీధి కుక్కలకు టీకాలు వేయటం, లేదా ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## అధిష్ఠానం చేతుల్లో
# మంత్రివర్గ విస్తరణ



**యాదాద్రి ప్రభాత సూర్యుడు** మంత్రివర్గ విస్తరణ అధిష్టానం చూసుకుంటుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. కమిట్మెంట్ ఉన్న నాయకులకు మంత్రివర్గ విస్తరణలో చోటు ఉంటుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక పార్లమెంట్ ఎన్నికలు రావడంతో మంత్రివర్గ విస్తరణ వాయిదా పడిరది. తెలంగాణలోనే మొట్టమొదటి శ్రీ మహావిష్ణువు ఆలయాన్ని తొలి ఏకాదశి పర్వదినాన దర్శించుకోవడం ఆనందంగా ఉంది. రాబోయే రోజుల్లో ఈ ప్రాంత ప్రజలు సమస్యలు పరిష్కరించడానికి అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. ఈ ప్రాంత ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.



## భారీగా పెరిగిన బంగారం ధరలు

**ముంబై - ప్రభాత సూర్యుడు**
దేశంలో మళ్లీ బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఇప్పటికే తులం బంగారం 74 వేల రూపాయలకు చేరుకున్న సంగతి తెలిసిందే. బుధవారం మరోసారి భారీగా బంగారం ధరలు పెరిగాయి. దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల(తులం) బంగారం ధర రూ.900 పెరిగి రూ.68,750కు చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.980 పెరిగి రూ.75వేలకు చేరింది. ఇక, వెండి ధరలు కూడా పరుగులు పెడుతున్నాయి. కేజీ వెండి ధర రూ.1000 పెరిగి రూ.96వేలకు చేరుకుంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో పసిడి, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల(తులం) బంగారం ధర రూ.68,750గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.75గా ఉంది. ఇక, కిలో వెండి ధర రూ.1,00500కు చేరుకుంది. విజయవాడలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## ఢిల్లీ హైకోర్టులో
# కేజ్రీవాల్ పిటిషన్

### తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

**న్యూ ఢిల్లీ - ప్రభాత సూర్యుడు**




మద్యం పాలసీకి సంబంధించిన సీబీఐ కేసులో సీఎం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మనుసింఘ్వి, విక్రమ్ చౌదరి.. సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీపీ సింగ్ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 29న హైకోర్టు విచారణ జరుపనున్నది. మద్యం పాలసీ కేసులో ఇప్పటికే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను సీబీఐ జూన్ 26న అరెస్టు చేసింది. అదే నెల 20న ట్రయల్ కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ట్రయల్ కోర్టు నిర్ణయంపై ఈడీ హైకోర్టును ఆశ్రయించగా బెయిల్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత సీబీఐ ఆయనను జైలులో అరెస్టు చేసింది. అనంతరం మూడురోజుల పాటు కస్టడీకి తీసుకున్నది. తనను సీబీఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన ఢల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా కోర్టు ఇరువర్గాల వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై 29న వానదలు విననున్నది. ఇప్పటికే ఈడీ కేసులో సుప్రీంకోర్టు ఢల్లీ ముఖ్యమంత్రికి ఇటీవల బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన సీబీఐ కేసులో జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# గొర్రెల స్కామ్ లో మాజీ మంత్రి కేటీఆర్ పీఏ?

**కరీంనగర్ - ప్రభాత సూర్యుడు**



బీఆర్ఎస్ హయాంలో జరిగిన స్కాములపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. వాటిలో ముఖ్యంగా గొర్రెల స్కాంపై ఏసీబీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతి లింక్స్ బయటకు వచ్చినట్టు సమాచారం. 700 కోట్ల స్కాంలో తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా ఎక్కడ దొరికితే అక్కడ దోచేశారు. మంత్రి తలసాని ఓఎస్డీ కళ్యాణ్ కుమార్, సీఈఓ రాంచందర్ అరెస్ట్ తర్వాత కొత్త పేర్లు తెరపైకి వస్తున్నాయి. అందుకు కళ్యాణ్ కుమార్ డేటా లిస్టులో తిరుపతి పేరు ఉండటం కేటీఆర్ వర్గాన్ని కలవరపెడుతోందిసిరిసిల్ల జిల్లాకు చెందిన రాజు అనే కాంట్రాక్టర్‌కి అప్పగించడంలో తిరుపతి పాత్ర చాలా ఉందని ఏసీబీ అధికారులు డేటా సేకరించారు. అయితే, డబ్బులు ఎంత చేతులు మారాయి. ఒక్క సిరిసిల్లలోనే వేలు పెట్టాడా? తన సొంత జిల్లా అయిన జగిత్యాలలో కూడా స్కాంకు సహకరించాడా అనేది అధికారులు ఆరా తీస్తున్నారు. మొత్తం కోటి రూపాయలకు పైగా అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే, ఆ లబ్ధిదారుల వివరాలు, అడ్రస్, ఫోన్ నెంబర్స్‌తో పాటు బ్యాంకు ఖాతాలను పరిశీలిస్తున్నారు. జిల్లాల వారీగా లబ్ధిదారులకు అమ్మిన యజమానుల డేటాలో డబ్బులు ఎలా చేరాయి. మళ్లీ వీరి ఖాతాలోకి ఎలా వచ్చాయో పూర్తి వివరాలు ఉన్నట్లు సమాచారం. గొర్రెల కాంట్రాక్టర్ రాజు నుంచి ఇతనికి డబ్బులు చేరిన విషయాన్ని గుర్తించినట్లు తెలుస్తోంది.కేటీఆర్‌కు అన్నీ తానై చూసుకునే తిరుపతికి చివాట్లు పెట్టినట్లు అత్యంత సన్నిహితులు చెబుతున్నారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు తనకు తెలియకుండా ఇంకా ఏం చేశారోనని అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. గొర్రెల స్కాంలో డబ్బులు తినడంపై తనకు చెడ్డపేరు వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. గతంలో గ్రూప్ 1 లీకేజీ విషయంలో తిరుపతి తీరుపై అనుమానాలు ఉన్నాయి. అప్పుడు వాళ్ల ప్రభుత్వమే ఉండటంతో కప్పిపుచ్చుకున్నారని, ఇప్పుడు ఒక్క కేసులో నిందితుడిగా మారితే తవ్వేకొద్దీ అక్రమాలు, అవినీతి బయటపడే అవకాశాలు ఉన్నాయంటున్నారు.కేటీఆర్ పేరు చెబుతూ గతంలో ఓఎస్డీ మహేందర్ రెడ్డి అధికారులపై పెత్తనం చెలాయించారు. ఫైల్స్ క్లియరెన్స్‌కి ఓ లెక్క ఉండేదని చెబుతుంటారు. కంఫర్డ్ ఐఏఎస్ ఇంటర్వ్యూల ఫైల్‌లో కూడా ఇన్వాల్వ్ అయి ఆయన పాత్ర ఏంటో నిరుపించుకున్నారు. ఇప్పుడు తిరుపతి కూడా స్కాముల్లో ఇరుక్కుంటాడని తెలుస్తుండటంతో కేటీఆర్ జాగ్రత్తలు తీసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం.

## మెట్రోతో రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలకు రెక్కలు



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**

ఎల్బీనగర్‌హయత్‌నగర్ మెట్రో కల త్వరలోనే సాకారం కానుంది. మరోవైపు హయత్‌నగర్ మెట్రో ప్లాన్‌తో.. రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. తొలుత ఐటీ కంపెనీల రాకతో భూముల విలువ అమాంతం పెరిగింది. ఇక రీజినల్ రింగ్ రోడ్డు వల్ల జిల్లాలో భూములు బంగారం అవుతాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అయితే ఎక్కడా లేనివిధంగా 100 కోట్ల రూపాయలు పలుకుతున్న భూమి కేవలం ఈ జిల్లాలోనే ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. హయత్‌నగర్‌కు మెట్రోతో.. రంగారెడ్డి జిల్లాకు మహర్దశ పట్టబోతోంది. మెట్రో రైలు విస్తరణకు సంబంధించి అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి. సైబరాబాద్‌ను న్యూయార్క్‌తో పోటీపడేలా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే శివారు ప్రాంతాల్లో ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇక ప్రఖ్యాతిగాంచిన రామోజీ ఫిలింసిటీ సైతం ఇక్కడే ఉండటంతో పర్యాటకులకు, సినిమా వాళ్లకు మెట్రో ఎంతో ఉపయోగపడుతుంది. రాచకొండ ప్రాంతాన్ని అద్భుతమైన ఫిలిం ఇండస్ట్రీగా మారుస్తామని సీఎం హామీ ఇచ్చారు. హయత్‌నగర్ మెట్రో ప్లాన్ ఎప్పటి నుంచో ఉంది. ఎల్బీనగర్ వరకే మెట్రో ఉండటంతో అక్కడి నుంచి వెళ్లాలంటే ట్రాఫిక్ కష్టాలు దారుణంగా ఉన్నాయి. ఎందుకంటే.. మెట్రో దిగాక బస్సు ఎక్కాలంటే చాలా దూరం నడిచి ముందుకు రావాల్సి వస్తోంది. అంతే కాకుండా 4 రోడ్ల కూడలి వల్ల వాహనాల రద్దీతో నడిచి వెళ్లాలంటే కష్టంగా ఉంటోంది. అందులోనూ హయత్‌నగర్‌లో మధ్యతరగతి వాళ్లు, కూలీ పనులకు వెళ్లేవాళ్లు ఉండేందుకు అనువుగా ఉంటుంది. కాబట్టి చాలా మంది అక్కడి నుంచే సిటీకి వెళ్తుంటారు. ఒక్కోసారి ఆటోలు, బస్సులు అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారు. వీటిన్నింటిని దృష్టిలో పెట్టుకున్న రేవంత్ సర్కార్ వీలైనంత త్వరగానే మెట్రో పూర్తి చేసేలా ప్లాన్ చేస్తోంది.

## సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే దమ్ము లేదు



**- రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు**
**- దేవుళ్ళను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారు**
**- నిబంధనలు పేరిట రైతుల నోట్లో ప్రభుత్వం మన్ను కొడుతుంది**
**- ప్రజల ఆలోచన పట్ల రేవంత్ రెడ్డికి స్పష్టమైన అవగాహన లేదు-**
**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**

రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ ఒట్టులు వేసి.. దేవుళ్ళను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శలు గుప్పించారు. రుణమాఫీలో నిబంధనలు పేరిట రైతుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మన్ను కొట్టిందన్నారు. పరిజ్ఞానం లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ఇచ్చిందన్నారు. రుణమాఫీ నియమనిబంధనలు రైతులకు ఉరి తాళ్ళుగా మారతాయన్నారు. రాజకీయ పార్టీలు, నేతలు ప్రజలను మోసం చేయాలని చూస్తారని గతంలో సీఎం రేవంత్ అన్నారని గుర్తుచేశారు. ప్రజల ఆలోచన పట్ల విరుచుకుపడ్డారు. రేవంత్ మరోసారి స్పష్టమైన మోసగించబడ్డామని అన్ని వర్గాల అవగాహన ఉందన్నారు. ప్రజలు అంటున్నారన్నారు. ఐదేళ్ళు తెలంగాణ ప్రజలు ఆకలినైనా అధికారం ఇచ్చారని... ఇష్టం వచ్చినట్లు చేయొచ్చని రేవంత్ భావిస్తున్నారన్నారు. గతంలో విమర్శలు చేసిన రేవంత్.. ఏడు నెలల నుంచి రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో చిత్తు కాగితంతో సమానమన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఇతర పార్టీల ఎమ్మెల్యేల మీద ఉన్న ధ్యాస.. భరిస్తారు కానీ.. అవమానాన్ని ప్రజా సమస్యలపై లేదన్నారు. భరించరన్నారు. మోసగాళ్ళను, సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని మాట ఇచ్చిన తప్పినవారిని పాలించే దమ్ము లేదని.. పేదల అంతిమంగా ప్రజలు బొంద ఇళ్ళు కూలగొట్టటమే పనిగా పెడతారని హెచ్చరించారు. అతి రేవంత్ రెడ్డి సర్కార్ పెట్టుకుందని తక్కువ కాలంలో ప్రజల ఎంపీ ఈటల రాజేందర్ నమ్మకాన్ని కోల్పోయిన సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## హస్తకళలకు ప్రోత్సాహం

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**



ముషీరాబాద్ లోని హస్తకళా భవన్ లో హ్యాండ్ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. హస్తకళల కార్పోరేషన్ 2013 లో ఏర్పడినప్పటికీ 2015 నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నాం. క్షేత్ర స్థాయిలో కళా నైపుణ్యం వారిని వృత్తులకు ప్రోత్సహిస్తూ వారికి మార్కెటింగ్ సౌకర్యానికి వేదికగా ఈ సంస్థ ముందుంది. 61 కోట్ల టర్నోవర్ చేస్తుంది. దానిని 600 కోట్ల టర్నోవర్ కి తీసుకుపోవాలి. ప్రభుత్వం అతిథులకు బయట దేశం, బయటి రాష్ట్రం నుండి వచ్చే అతిథులకు బహుమానాలు ఇస్తుంటారు. చేనేత వృత్తులకు ప్రోత్సహించడానికి చేనేత వస్త్రాలను ప్రభుత్వం తరుపున వివిధ సంస్థలకు ఇవ్వడానికి జీవో నెంబర్ 1 ద్వారా టెస్కో ద్వారా కొనుగోలు చేస్తారు. ఇవి కూడా ముఖ్యమంత్రి ,ఆర్థిక మంత్రి మాట్లాడి హస్తకళలు సంబంధించినవి వచ్చినప్పుడు ఈ కార్పోరేషన్ నుండి తయారు చేసినవి మాత్రమే కొనుగోలు చేసేలా జీవో తేవాలి. నేను కూడా సహకరిస్తా. ఈ పరిశ్రమ మార్కెట్ లో వందల కోట్ల టర్నోవర్ ఉంది. హస్తకళలు ఎక్కడికి వెళ్ళినా బహుమతి ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. తెలంగాణ వృత్తి కళాకారుల ద్వారా చేనేత, హస్తకళల అనేక రకాల వస్తువులు కొనుగోలు చేసే విధంగా షోరూంలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం తరుపున హస్తకళలు, చేతి వృత్తులు, చేనేత కలలు ప్రోత్సాహం ఉంటుంది. ఈ సంస్థ మరింత ఎదగాలి. నాయుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో మరింత ముందుకు పోవాలని అన్నారు.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ పై కన్నేసిన చైనా ?

**న్యూఢిల్లీ ప్రభాత సూర్యుడు**

తూర్పు లద్ధాఖ్ లో చైనా, భారత సైన్యం చేతిలో విఫలమయ్యాక, ఇప్పుడు పాక్ ఆక్రమిత కశ్మీర్(పిఓకె) పై కన్నేసింది. ఉపగ్రహ చిత్రం ద్వారా చైనా కజాకిస్థాన్ లో 13000 అడుగుల ఎత్తులో ఓ సైనిక స్థావరాన్ని ఏర్పరచుకుంటోందని స్పష్టమైంది. అది పాక్ ఆక్రమిత కశ్మీర్ కు అత్యంత సమీపంలో ఉంది. అయితే ఈ వార్తలను చైనా ఖండిస్తోంది.చైనాకు తన భూభాగాన్ని విస్తరించుకోవాలన్న కాంక్ష ఎక్కువ. 'ద టెలిగ్రాఫ్' రిపోర్టు ప్రకారం చైనా కజాకిస్థాన్ లో ఈ రహస్య సైనిక స్థావరాన్ని దశాబ్ద కాలంగా నిర్మిస్తోందని వార్త. కజాకిస్థాన్ ఇదివరకటి సోవియట్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా ఉంది. మీడియా రిపోర్టుల అనుసారం చైనా నిఘా టవర్ ను కూడా ఏర్పాటు చేసింది. అది ఆఫ్ఘనిస్థాన్ కు అత్యంత సమీపంలో ఉంది. దీనిని 'కౌంటర్ టెర్రర్ బేస్' రూపంలో 2021 లో నిర్మించారని 'ఎకనామిక్ టైమ్స్' పేర్కొంది. ప్రస్తుతం చైనా మధ్య ఆసియా ప్రాంతంలో పట్టును సాధిస్తోంది. కజాకిస్థాన్ లో చైనా సైనిక స్థావరం కేవలం సైనిక పరంగానే కాక, ప్రాంతీయ ప్రభావాన్ని చూపేదిగా ఉండనున్నది. చైనా తన ఇరుగుపొరుగు దేశాల భూభాగాలను ఆక్రమించుకుని విస్తరించాలని చూస్తోందన్నది యధార్థం.



## సంపాదకీయం

### ప్రపంచాన్ని కుదిపేస్తున్న 'మేక్ ఇన్ ఇండియా'

ప్రధాని మోడీ మొదటి దఫాలో వచ్చిన 'మేక్ ఇన్ ఇండియా' కాన్సెప్ట్ చాలా తక్కువ సమయంలోనే మంచి ఫలితాలను సాధించింది. చైనా ప్రొడక్ట్ లను ద్వేషించే ప్రపంచం భారత్ ప్రొడక్ట్స్ వైపు మొగ్గు చూపుతోంది. భారత్ కూడా ప్రపంచ మన్ననలను అందుకునేందుకు నాణ్యమైన వస్తువులను తయారు చేసి ఎగుమతి చేస్తుందివిదేశాల్లో భారతీయ వస్తువు (మేడ్ ఇన్ ఇండియా)లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ విషయాన్ని ఎగుమతి లెక్కలు ధ్రువీకరిస్తున్నాయి. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాత్కాలిక వాణిజ్య డేటా ప్రకారం.. భారతదేశం మొత్తం ఎగుమతులు (వస్తువులు, సేవలతో సహా) ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలల కాలంలో వి200.3 బిలియన్లుగా ఉన్నాయి. గతేడాదిఏప్రిల్ నుంచి జూన్ మూడు నెలల కాలంలో వి184.5 బిలియన్లుగా ఉన్నాయి. విశేషం ఏంటంటే.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశం చేసిన అత్యధిక ఎగుమతి ఇదే.ఏ దేశం ఎగుమతి డేటా ఎలా పెరిగిందో ఎలా లెక్కిస్తారంటే.. ఆ దేశంలో తయారైన వస్తువులకు ఇతర దేశాల్లో మార్కెట్‌లో డిమాండ్ ఎంత పెరిగిందన్న దాన్ని బట్టి లెక్కిస్తారు. భారతదేశం ఎగుమతులకు కూడా విదేశాలలో విపరీతమైన క్రేజ్ ఉంది. అందుకే భారత ఎగుమతుల్లో బలమైన పెరుగుదల కనిపిస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన డేటాను పరిశీలిస్తే, జూన్ 2024లో వస్తువుల ఎగుమతి 2.55 శాతం పెరిగి 35.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది ఏడాది క్రితం జూన్‌లో 34.32 బిలియన్ డాలర్లుగా ఉంది. గత నెల, మే, 2024లో, భారతదేశ వస్తువుల ఎగుమతి 9.1 శాతం పెరిగి వి38.13 బిలియన్లకు చేరుకుంది. ఎగుమతులే కాదు.. దిగుమతులను కూడా దేశం పెంచుకుంది. జూన్ లో దేశ దిగుమతి 5 శాతం పెరిగింది. జూన్, 2024లో వస్తువుల దిగుమతి 5 శాతం పెరిగి 56.18 బిలియన్ డాలర్లకు చేరుకోగా, జూన్, 2023లో అది 53.51 బిలియన్ డాలర్లుగా ఉంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రకారం.. జూన్‌లో భారత వాణిజ్య లోటు 20.98 బిలియన్ డాలర్లుగా నమోదైంది.ఒకవైపు దేశంలో ద్రవ్యోల్బణం గణాంకాలు పెరిగాయి. మొదటిది, రిటైల్ ద్రవ్యోల్బణం 5 శాతానికి పైగా ఉంది. టోకు ద్రవ్యోల్బణం డేటాలో, డబ్ల్యూపీఐ కూడా 3.36 శాతానికి చేరుకుంది. అయితే, ఎగుమతి డేటా శుభవార్తను మోసుకచ్చింది.దేశ ఎగుమతుల డేటాను పరిశీలిస్తే.. ఈ ఆర్థిక సంవత్సరంలో దేశం ఎగుమతుల్లో 800 బిలియన్ డాలర్లకు పైగా వృద్ధిని సాధించిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఎగుమతి డేటాను విడుదల చేస్తూ, త్రైమాసిక గణాంకాలు ఆశాజనకంగా ఉన్నాయని.. మొత్తం ఎగుమతులు 200 బిలియన్ డాలర్లు దాటిందని, ఇదే వేగం కొనసాగితే ఈ ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 800 బిలియన్ డాలర్లు దాటుతాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ తెలిపారు.ప్రధాని మోడీ మొదటి దఫాలో వచ్చిన 'మేక్ ఇన్ ఇండియా' కాన్సెప్ట్ చాలా తక్కువ సమయంలోనే మంచి ఫలితాలను సాధించింది. చైనా ప్రొడక్ట్ లను ద్వేషించే ప్రపంచం భారత్ ప్రొడక్ట్స్ వైపు మొగ్గు చూపుతోంది. భారత్ కూడా ప్రపంచ మన్ననలను అందుకునేందుకు నాణ్యమైన వస్తువులను తయారు చేసి ఎగుమతి చేస్తుంది. భారత్ ప్రాచీణమైన సంప్రదాయంలో భాగంగా ఇక్కడి వస్తువులకు కూడా అంతే క్రేజ్ ఉంటుంది. కాబట్టి ప్రపంచం వీటిని ఎక్కువగా ఆదరిస్తుంది.ఈ ఎగుమతులు ఇలానే పెరుగుకుంటూ వెళ్తే.. దేశం మరింత ఆర్థికంగా బలపడుతుందని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. మోడీ చెప్పిన విధంగా తక్కువ సమయంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని చెప్తున్నారు.



## మీరు చేసిన దోపిడీ అందరు చెయ్యరు

**- మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి**

**మంథని ప్రభాత సూర్యుడు** గతంలో బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన దోపిడీల పనులే ప్రస్తుతం శ్రీధర్ బాబు హయాంలో కొనసాగిస్తున్నారని అనుకోవడం పూర్తిగా వారి అవివేకానికి నిదర్శనమని మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి మున్సిపల్ పాలకమండలి సభ్యులతో కలసి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్ట మధుకర్ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆయన సోదరులు శ్రీను బాబు పై మరియు మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి పై చేసిన ఆరోపణలను మున్సిపల్ చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు తీవ్రంగా ఖండిరచారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులకు తాము తమ నాయకులు ఎవరు అడ్డుపడరని చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి పుట్ట మధు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంథని నుండి గెలిచిన వ్యక్తి శ్రీధర్ బాబు ఒక్కరే అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో మంథని ప్రాంత ప్రజలకు ఎట్లాంటి అసౌకర్యాలను కలిగిన తన సోదరుడు శీను బాబు ద్వారా నిత్యం అందుబాటులో ఇద్దరు నాయకులు సేవ చేస్తున్నారని అటువంటి ప్రజా సేవ చేసే నాయకులపై విమర్శలు చేస్తే రాజకీయ పుట్టుగతూలు ఉండవనీ హెచ్చరించారు. తాము స్థానికులం కాదంటూ చేసిన ఆరోపణలు సైతం తీవ్రంగా ఖండిస్తున్నామని తాము పుట్టి పెరిగిన ప్రాంతం చదువుకున్న ప్రాంతం సైతం మంథని అని మా యొక్క స్థానికత విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే పుట్ట మధు వారి సతీమణి పుట్ట శైలజని అడిగి తెలుసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులు అక్రమాలకు పాల్పడే చరిత్ర తమ నాయకులది తమ పార్టీ శ్రేణులది కాదని ఆ అలవాటు గతంలో ఉంది గనుక పచ్చకామర్ల వాళ్లకి లోకమంతా పచ్చగా కనబరిచినట్లు అగుపిస్తుందని ఇకనైనా ఇటువంటి చౌకబారు ఆరోపణలు మానుకొని తమ పనులు తాము చూసుకుంటే మంచిదని హితవు పలికారు.పుట్ట మధు ప్రజల్లో కనుమవుతున్న విషయాన్ని తెలుసుకొని నిత్యం వార్తల్లో కనబడాలని ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని అన్నారు. ఆరోపణలు చేయడం కాదు ఆధారాలతో బయట పెట్టాలని లేనిపక్షంలో ప్రజల నుంచి చీత్కారాలను ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు చొప్పకట్ల హనుమంతు, వి కే రవి, గుండా విజయలక్ష్మి పాపారావు, నక్క నాగేంద్ర శంకర్, కొట్టే పద్మా రమేష్, వేముల లక్ష్మి సమ్మయ్య పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/ HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215